REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | శుక్రవారం 24-4-59

# జమీన్ రైతు

సంపుటి 31 ┆ సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ┆ సంచిక 17

## హైదరాబాద్ లేఖ

★ ★ ★ మా విలేకరి ★ ★ ★

## రోజురోజుకు విచిత్రరూపం దాల్చుతున్న ఆహారసమస్య

రాష్ట్ర ఆహార సమస్య దినదినం విచిత్ర రూపం దాల్చుతున్నది. రైతులకు రావలసిన ధరల విషయంలో కాని, వినియోగదార్లు చెల్లించవలసిన ధరల విషయంలో కాని అటు కేంద్రప్రభుత్వం, యిటు రాష్ట్రప్రభుత్వం బాధ్యత తమది కాదంటే తమది కాదని తప్పుకుంటున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో కనీసం పదిలక్షల టన్నుల మిగులు ధాన్యముంటుంది. ఇక్కడ ధరలు హెచ్చుగా ఉండవలేమిటని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు చెబుతారు. అసలు హైదరాబాదులో కాని ఈ రాష్ట్రములో మరెక్కడ కాని హెచ్చుధరలు ఉన్నాయనీ, యిక్కడ ఆహార సమస్య అంటూ ఒకటి ఉందనికూడా కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ చాలాకాలంమటుకు అంగీకరించనే లేదు.

రాష్ట్ర ప్రభుత్వంవారేమో, హైదరాబాదు, సికిందరాబాదు, నాగార్జున సాగర్ లాంటి వినియోగ కేంద్రాలలో ఆహారధరలు మిన్నుముట్టుతున్నమాట నిజమే అయినప్పటికీ, చౌకదుకాణాలు తెరవడం మినహా మరో మార్గంలేదని, యిందుకు తక్కువధరకు ధాన్య సేకరణ చేయవలసి ఉంటుందనీ లేదా అమ్మకానికి సబ్సిడీ యివ్వవలసి ఉంటుందనీ, యిందుకు అవసరమైన అధికారాలు కానీ - ఆర్థికస్తోమత కానీ తమకు లేదనీ ముఖ్యమంత్రి చెబుతున్నారు. (అసలు ధరలు హెచ్చాయన్న విషయాన్ని కూడా వ్యవసాయమంత్రి తిమ్మారెడ్డిగారు అంగీకరించడం లేదు.)

ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, మద్రాసు రాష్ట్రాలను కలిపి దక్షిణ ఆహారమండలాన్ని కేంద్రం కొందేళ్ళక్రితం ఏర్పాటు చేసింది. మద్రాసురాష్ట్రం ఈ సంవత్సరం తనకు సరిపోను పండించుకున్నదికాని తంజావూరుజిల్లా నుంచి కేరళప్రభుత్వము, వర్తకులు భరీమలు చేస్తున్నందున మద్రాసురాష్ట్రంలో ధరలు హెచ్చాయి కాబట్టి మద్రాసునుంచి ఎగుమతులు జరగకుండా నిషేధించాలని మద్రాసు ప్రభుత్వంచేసిన సూచనను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించింది. కాని మద్రాసు రాష్ట్రంలోకి ఆంధ్రనుంచి, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతులుమాత్రం అనుమతిస్తున్నారు. అక్కడినుంచి ఎగుమతులు లేక దిగుమతులు మాత్రమే జరుగుతున్నందున ఆ రాష్ట్రంలో ధరలు హెచ్చుదంలేదు.

ఆంధ్రప్రదేశ్ నుంచిమాత్రం కేరళకు దాదాపు అయిదారు లక్షల టన్నులు; లక్షా, లక్షన్నర టన్నులు మైసూరుకు ఎగుమతి అవుతున్నాయి. మద్రాసుకు మేలురకమైన బియ్యం లక్ష టన్నులవరకు తరలిపోతున్నాయి. ఇంతే కాక లక్ష టన్నులకుపైగా ఉత్తమ రకమైన బియ్యం బొంబాయి, కలకత్తా మార్కెటులకు కేంద్రప్రభుత్వం అనుమతితోనే ఎగుమతి అవుతున్నాయి. ఈ రాష్ట్రంలో పది లక్షల టన్నులు మిగులుకాబట్టి బియ్యమంతా రాష్ట్ర ప్రజల వినియోగంలో ఉపయోగపడేవని కేంద్రాధికార్లు చెబుతున్నారు. కాని ఈ ఎగుమతులుపోను మిగులుబియ్యంలో ఒక లక్ష టన్నులు రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఆ రాష్ట్రంలోని కరువు ప్రాంతాలలో ధరలు అదుపులో పెట్టేందుకు మాత్రం కేంద్రప్రభుత్వం అంగీకరించడంలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరినట్లు ఈ రాష్ట్రాన్నే ఒక ఆహారమండలంగా నిర్ణయించాలంటే పదిలక్షల బియ్యాన్ని సేకరించి కేంద్రం సూచించిన ప్రకారం రాష్ట్రప్రభుత్వం ఎగుమతి చెయ్యాలని కేంద్రప్రభుత్వం షరతు పెట్టింది. ఇన్నిలక్షల టన్నుల బియ్యం సేకరణ చేయాలంటే యుద్ధంరోజుల్లోవలె ప్రతిరైతు నుంచికొంతధాన్యం తీసుకోవలసి ఉంటుందనీ, అందుకు రాష్ట్రప్రభుత్వం సంసిద్ధంగా లేదనీ, కావాలంటే 6 లక్షలు లేక 7 లక్షలు సేకరించి సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి క్రితంవారం చెప్పారు.

కేంద్రప్రభుత్వం ఇంతవరకూ ఈ విషయమై ఎలాంటి అభిప్రాయాన్ని చెప్పలేదు. ఆంధ్రదేశం బియ్యానికి ముఖ్యంగా కొన్నిరకాల బియ్యానికి, మద్రాసు, కలకత్తా, బొంబాయి లాంటి కొన్ని మార్కెటులు అనువైనవిగా వున్నాయి. దక్షిణ ఆహార మండలం పెట్టి ఈ ప్రాంతాలకు ప్రైవేటు ఛానెల బియ్యం వెళ్లకుండా ప్రభుత్వం నిషేధించినప్పటికీ, ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే తక్కువ ధరలకే మిల్లర్లు, వర్తకులు రైతుల వద్దనుంచి

—కొరవ 12 వ పేజీలో

## మంత్రివర్గ విస్తరణ శాశ్వతంగా విరమించబడినట్లే!

మంత్రివర్గ విస్తరణ ఆరు మాసాల వరకు లేదన్నారు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు. కాని అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నదానినిబట్టి, యీ విస్తరణ వాయిదా ఆరు మాసాలుగాదు, మిగిలివున్న మూడుసంవత్సరాలా సని తెలుస్తున్నది. ఉన్నవారు నిర్వహించలేకుండా పోతేగదా, క్రొత్తవారి అవసరమని ముఖ్య మంత్రిగారి వుద్దేశ్యం. సంజీవరెడ్డిగారి బలంలోని రహస్యం మంత్రివర్గాన్ని విస్తరించకుండడంలోనే వున్నది.

## భావతరంగాలు

★★★★ మా రాజకీయ పరిశీలకుడు ★★★★

బందరులో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం పొందాడు. డాక్టరు కొల్లిపల్లి అచ్యుతరామయ్యగారు 6695 ఓట్లు మెజారిటీతో, ప్రతిపక్షాల ఐక్య సంఘటన అభ్యర్థిని ఓడించాడు. పిడతల్లి ప్రాప్తమో, సంజీవరెడ్డిగారి అదృష్టమో, బ్రహ్మయ్యగారి సారథ్యమో, చల్లపల్లి ఖజాంచీతనమో, అచ్యుతరామయ్యగారి మంచితనమో— కారణం ఏదైనా, యీ తరుణంలో కాంగ్రెస్ గెలువడం గొప్ప విషయమే.

చెన్నారెడ్డివర్గంవారు బయటకు వెళ్ళినంత మాత్రాన కాంగ్రెస్ బలహీనపడలేదని, కాంగ్రెస్ బలం యినుమడించిందని సంజీవరెడ్డి సత్యనారాయణరాజుగారలు చేసిన ప్రకటనలను యీ ఎన్నిక ఫలితం నూటికి నూరుపాళ్లు బలపరుస్తుంది. ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాలలో హైకమాండు మరింత శ్రద్ధవైఖరిని అవలంబించుటకు యిది దోహదమిస్తుంది. సంజీవరెడ్డిగారికి తన అనుచరులనుకూడా లెక్కచెట్టవలసిన అవసరంలేని బలాన్ని చేకూర్చింది. నిర్మొగమాటంగా చెప్పవలసివస్తే యీ ఎన్నిక ఫలితాలివి.

ఈ వుపఎన్నికలో ప్రతిపక్షాలన్నీ ఏకమైనవి. రాజకీయాలలో ఉత్తర దక్షిణ ధృవాలైన కమ్యూనిస్టులు జనసంఘంవారు, ఎటూ గాని చెన్నారెడ్డివర్గంవారు యీ ఎన్నికలో చేతులు కలిపారు. ఏ క్షణంలో ఏపార్టీ వైఖరి ఏవిధంగా వుంటుందో తెలియని అయోమయ స్థితిలో వున్నది మనదేశం. ఆశయాలు, ఆద

—కొరవ 7 వ పేజీలో

నిర్మల స్పెషల్ * * *

కాఫీ పొడి - వక్క పొడి

❖ కాఫీ గింజలు వేయించినవి

పచ్చివి అమ్మబడును

నిర్మల కాఫీవర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

## యిల్లు అమ్మబడును

* * *

నెల్లూరు టౌను 10వ వార్డు మునేవారుపేటలో డో. నం 47/1 కు పాత డో. 537 కు గల 12 అంకణములు కాలీస్థలమున్నూ యింటిలో 3 అంకణములు పెంకుటిల్లున్నూ, వరండా $1\frac{1}{2}$ అంకణమున్నూ, 1 అంకణము మిద్దెయున్నూ. కల్లు: $5\frac{1}{2}$ అంకణములుగల మిద్దె పెంకుటిల్లు వగైరాలున్న యీ క్రింది షరతులకు లోబడి 26-4-59 తేదీన పగలు 11 గం॥ కు నెల్లూరు మునేవారుపేటలో సదరు యింటివద్దనే బహిరంగముగా వేలము వేయబడును.

—: షరతులు :—

(1) యీ యింటిలో బాడుగకు వున్న వారు వారికి యీ ఆస్తి స్వారంగా విక్రయ అగ్రిమెంటు అయినట్లు ప్రకటించినది. అది శుద్ధ అబద్ధం. యీ ఆస్తిని కొనుక్కొనేవారే, వారి స్వంత జవాబ్దారీన స్వాధీనం చేసుకోవలసినది.

(2) పాట పాడువారు ప్రతి ఒక్కరు రూ. 100/- లు నావద్ద డిపాజిటు చేయవలెను. పాట తెగగానే కొనుక్కోలుదారు గాక మిగతవారి డిపాజిట్లు వాపసు ఇవ్వబడును.

(3) కొనుగోలు చేసినవారు పాట మొత్తములో $\frac{1}{4}$ వంతు వెంటనే చెల్లించి రశీదు పొందవలెను. కొరవ $\frac{3}{4}$ వంతు మొత్తం 30 రోజులలోగా చెల్లించి చెరిసగం ఖర్చులతో రిజిస్టరు చేయించుకోవలసినది.

(4) ఏ కారణంచేతనైనా పాటదారు పై షరత్తులకు తప్పినయెడల అతనిఖర్చు మీద మరల వేలముచేసి నష్టమువచ్చే యెడల ఆట్టి డిపాజిటువల్ల రాబట్టుకొబడును.

— రావి సుబ్బరామానాయుడు,
ప్రాపర్టీ గార్డియన్.

(O. P. 104 of 49. Dt. Court, Nellore.)

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 41 of 55. E. P. 24 of 59.

పెనుశాకం చెంచురెడ్డి —వాది.

మల్లవరపు చెంచురామయ్య (2) మల్లవరపు కృష్ణమూర్తి (3) మల్లవరపు మోహనరావు మైనరుగార్డియన్ కృష్ణమూర్తి (4) గడ్డం సుబ్బరామిరెడ్డిగారలకు —ప్రతివాదులు.

యీ నెంబరున అమలులో ప్రతివాదులకు ఎన్నిపర్యాయములు సేలునోటీసులు చేయించినప్పటికి వారికి జారీకానందున వారికి సేల్ నోటీసు నిమిత్తము 10-6-59 తేదీకి వాయిదా వేసియున్నారు. ఆరోజు పై కోర్టుకు పగలు 10 గం॥కు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును.

—యం. మల్లిఖార్జునరావు,
వాది అడ్వొకేటు.




# ★★ వార్తలు వ్యాఖ్యలు ★★

(3-వ పేజీ తరువాయి)

నిష్పృహకు, ప్రభుత్వ విధానాలపట్ల వారి వ్యతిరేకతకు ప్రజల నిదర్శనాలు.

[illegible]

## ఉపఎన్నికల ఫలితాలు

[illegible]

## మితవాద పక్షం

[illegible]

## మరలా మతకలహాలా!

[illegible]

## శ్రీ పంత్ అస్వస్థత

[illegible]

## ఇదీ లోకవృత్తం

(3 వ పేజీ తరువాయి)

[illegible]

లాల నష్టం కలిగించింది!

[illegible]

## విదేశ వార్తలు

(3-వ పేజీ తరువాయి)

[illegible]

## మలయా క్రొత్త ప్రధాని

[illegible]

